క్లుప్తంగా

వైఎస్సార్‌సీపీలో చేరిక



వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

ధర్మవరం: ముదిగుబ్బ మండలం మర్తాడుకు చెందిన పలువురు సర్పంచ్ శివారెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరారు. శుక్రవారం తన నివాసంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో చిన్న నర్సింహులు, మునిస్వామి, వారాదప్ప, నాగరాజు, పుల్లయ్య, బాలరాజు, ఆదెప్ప, సాకే ఆదెప్ప, పెద్ద నర్సింహులు, పెద్దిరాజు ఉన్నారు.

ల్యాప్‌టాప్ అందజేత

స్థానిక 1వ వార్డుకు చెందిన బీటెక్ విద్యార్థిని రుక్మిణికి రూ.36 వేలు విలువైన ల్యాప్‌టాప్‌ను ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి వితరణ చేశారు. ఉన్నత చదువులకు సాయం అందిస్తానని ఎమ్మెల్యే భరోసానిచ్చారు. వైఎస్సార్ సీపీ 1వ వార్డు ఇన్‌చార్జ్ చెలిమి పెద్దన్న, బైముతక రమణ ఉన్నారు.

వైఎస్సార్‌సీపీని గెలిపించండి



ఇంటి రిజిస్ట్రేషన్ పత్రాలు అందిస్తున్న కేతిరెడ్డి సుప్రియ

ధర్మవరం అర్బన్: ధర్మవరం అభివృద్ధి కోసం వైఎస్సార్‌సీపీని గెలిపించాలని ఎమ్మెల్యే కేతిరెడ్డి సతీమణి సుప్రియ ప్రజలను కోరారు. పట్టణంలోని 9వవార్డు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మాసపల్లి సాయికుమార్ వార్డులో శుక్రవారం ఎమ్మెల్యే కేతిరెడ్డి సతీమణి సుప్రియ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. జగనన్న ఇంటి లబ్ధిదారులకు ఇంటి రిజిస్ట్రేషన్ పట్టాల పంపిణీ చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ కాచర్ల లక్ష్మి, కౌన్సిలర్లు యర్రగుంట్ల భాగ్యలక్ష్మి, కత్తె ఆదిలక్ష్మి, రమాదేవి, వైఎస్సార్‌సీపీ నాయకులు రమాదేవి, కార్యకర్తలు పాల్గొన్నారు.

డిజిటల్ లైబ్రరీ ప్రారంభం



డిజిటల్ లైబ్రరీని ప్రారంభిస్తున్న దృశ్యం

బత్తలపల్లి: గరిశలపల్లిలో రూ.16 లక్షలతో నిర్మించిన డిజిటల్ లైబ్రరీని మహిళా ప్రజాప్రతినిధులు శుక్రవారం ప్రారంభించారు. పట్టణాలు, జిల్లా కేంద్రాల్లో డిజిటల్ లైబ్రరీలు ఉండేవని, నేడు జగనన్న గ్రామాల్లో సైతం అందుబాటులోకి తెచ్చారన్నారు. పాఠశాలకు లైబ్రరీని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎంపీపీ బగ్గిరి త్రివేణి, జెడ్పీటీసీ కోటి సుధ, వైస్ ఎంపీపీ గజ్జెల వెంగళరెడ్డి, సర్పంచులు మాదిరెడ్డి పద్మావతి, చల్లా కరుణాకర్‌నాయుడు, నాయకులు నాగిరెడ్డి, చెన్నారెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, సుధాకర్, కప్పల సుదర్శన్, ఈశ్వరయ్య, రమణారెడ్డి, వెంకటనారాయణ పాల్గొన్నారు.

ఇంటిపట్టాల పంపిణీ

బత్తలపల్లి: పేదల సొంతింటి కలను నెరవేర్చిన ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికే దక్కుతుందని ఎంపీపీ బగ్గిరి త్రివేణి అన్నారు. శుక్రవారం అప్పరాచెరువు గ్రామ సచివాలయంలో 90 రోజుల పథకంలో భాగంగా 50 మందికి ఇంటి పట్టాలను ఆమె పంపిణీ చేశారు. వైఎస్సార్‌సీపీ నాయకులు సత్యనారాయణరెడ్డి, అంకె వీరనారప్ప, మునలప్ప, వీఆర్‌ఓ, విఆర్‌ఎలు తదితరులు పాల్గొన్నారు.

భారీ మెజార్టీ లక్ష్యంగా పనిచేద్దాం



కేతిరెడ్డి వెంకటకృష్ణారెడ్డికి స్వాగతం పలుకుతున్న స్థానిక ప్రజాప్రతినిధులు

ధర్మవరం రూరల్: సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని భారీ మెజార్టీతో గెలిపించడమే లక్ష్యంగా పని చేద్దామని ఎమ్మెల్యే సోదరుడు కేతిరెడ్డి వెంకటక్రిష్ణారెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన గొట్లూరులో స్థానిక నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొట్లూరు వైఎస్సార్‌సీపీకి కంచుకోటగా ఉందన్నారు. మరోసారి రెట్టింపు ఉత్సాహంతో పని చేసి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిని చేసుకుందామన్నారు.

జగనన్నను సీఎం చేసుకుందాం

కనగానపల్లి: పేదలందరికీ సంక్షేమ పథకాలు అందాలంటే రాబోయే ఎన్నికల్లో జగనన్నను సీఎంగా చేసుకోవాలని ఎంపీపీ భాగ్యమ్మ తెలిపారు. మండలంలోని కేఏస్ పాళ్యం గ్రామంలో శుక్రవారం వైఎస్సార్‌సీపీ మండల ప్రజాప్రతినిధులు, నాయకులు ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ అమరనాథరెడ్డి, నాయకులు నాగముని, సుధీర్‌రెడ్డి, రమణారెడ్డి, వెంకటరాముడు, ప్రభాకర్, ఎంపీటీసీలు క్రిష్ణారెడ్డి, ఆదినారాయణ, సర్పంచులు అంజినప్ప, నారాయణరెడ్డి పాల్గొన్నారు.

చంద్రబాబు మాటలు నమ్మి మోసపోవద్దు

- ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి



ముష్టూరులో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

బత్తలపల్లి: టీడీపీ అధినేత చంద్రబాబు మాటలను నమ్మి మోసపోవద్దని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. శుక్రవారం ఈదుల ముష్టూరు, బీసీ కాలనీల్లో ఆయన ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలతో ప్రజలు పొందిన లబ్ధిని వివరించారు. ఫ్యాను గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీని గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు పాదయాత్రలో ప్రజలకు ఇచ్చిన హామీలనే కాకుండా, ఇవ్వని హామీలను కూడా అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కే దక్కుతుందన్నారు. చంద్రబాబు మరోసారి ప్రజలను మోసం చేసేందుకు వస్తున్నారన్నారు. గత ప్రభుత్వంలో ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలు, జన్మభూమి కమిటీల వద్ద పడిగాపులు కాస్తేనే పనులు జరిగేవన్నారు. గతంలో ఒకరు మృతి చెందితే మరొకరికి కొత్త పింఛన్ వచ్చేది కాదన్నారు. కానీ నేడు జగనన్న ప్రభుత్వంలో అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు ఇంటి వద్దకే అందిస్తున్నామన్నారు. జగనన్న డ్వాక్రా అక్కాచెల్లెమ్మలకు పెద్దపీట వేశారని కొనియాడారు. అంతకుముందు గ్రామంలో స్థానిక నాయకులు ముష్టూరు నరసింహారెడ్డి, సర్పంచు చెడిపోతుల గోపాల్ ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు. ఎంపీపీ బగ్గిరి త్రివేణి, జెడ్పీటీసీ కోటి సుధ, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ గొల్లపల్లి రామకృష్ణారెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్ మాదిరెడ్డి జయరామిరెడ్డి, సచివాలయ మండల కన్వీనర్ రాం భూపాల్‌రెడ్డి, మాజీ కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి, స్థానిక నాయకులు పాటిల్ ఓబిరెడ్డి, సుధాకరరెడ్డి, ప్రభాకరరెడ్డి, చిట్టిబాల మనోహరరెడ్డి, శ్రీనివాసరెడ్డి, బోయ సాంబ, కుమ్మర శ్రీరాములు, కోట్ల ఆదెప్ప, ఎర్రిక్కలప్పగారి పోతులయ్య, గుజ్జల గంగాధర్, స్కూల్ కమిటి చైర్మన్ మనోహర్, హరిజన లింగా, పాముల ఈశ్వరయ్య, అబ్బన్నగారి శ్రీనా, బత్తిని బత్తినన్న, కొట్టాల సాంబశివుడు, చంద్ర, వెంగన్న తదితరులు పాల్గొన్నారు.

సజ్జలను కలిసిన డాక్టర్ బత్తల హరిప్రసాద్



సజ్జల రామకృష్ణారెడ్డితో డా. బత్తల హరిప్రసాద్

కదిరి అర్బన్: విజయవాడలో శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డిని వైఎస్సార్‌సీపీ బీసీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా. బత్తల హరిప్రసాద్, బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బత్తల వెంకటరమణ మర్యాదపూర్వకంగా కలిశారు. కదిరి నియోజకవర్గంలో పార్టీ విషయాలపై చర్చించారు.

పాండురంగ స్వామి ఆలయాన్ని సుందరంగా నిర్మిస్తాం



పాండురంగ ఆలయ జీర్ణోద్ధరణ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

ధర్మవరం: పట్టణంలోని పురాతన పాండురంగ ఆలయాన్ని సర్వాంగ సుందరంగా పునర్నించేందుకు చర్యలు చేపట్టామని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక పాండురంగ స్వామి ఆలయంలో రూ.1.25 కోట్లతో చేపట్టనున్న జీర్ణోద్ధరణ పనులను ప్రారంభించారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యే కేతిరెడ్డికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేతిరెడ్డి మాట్లాడుతూ పట్టణంలోని పురాతన పాండురంగ స్వామి ఆలయం శిథిలావస్థకు చేరడంతో విషయాన్ని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఇందుకు స్పందించిన జగనన్న రూ.1.25 కోట్లు విడుదల చేస్తూ జీవో జారీ చేశారన్నారు. ఆలయం చుట్టూ గర్భగుడి, గోపురం, శిథిలావస్థకు చేరిన ప్రాంగణం, నూతన ధ్వజస్తంభం, ఉపాలయాలు, కళ్యాణమండపంలను కొత్తగా నిర్మిస్తామన్నారు. పనులు పూర్తి వేద పండితుల సలహాలు సూచనలు మేరకు చేపట్టడం జరుగుతోందన్నారు. ఆలయ కమిటీ చైర్మన్ తబ్జూలు శ్రీనివాసులు పట్టణప్రజల తరఫున ఎమ్మెల్యే కేతిరెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఆలయ ఈవో వెంకటేశ్వర్లు, చింతా క్రిష్ణయ్య, నాగిరెడ్డి, చితంబరేశ్వరబాయ్, కౌన్సిలర్లు చందమూరి నారాయణరెడ్డి, జేసీబీ రమణ, గజ్జల శివ, కడప రంగస్వామి, చింతా యల్లయ్య, బూశెట్టి రామకృష్ణ, బడన్నపల్లి కేశవరెడ్డి, కాచర్ల అంజి, పెద్దిరెడ్డిగారి శ్రీనివాసులు, తీర్థాల వెంకట రమణ, సుభాన్, తోపుదుర్తి వెంకటరాముడు, వంట రమేష్, కత్తె పెద్దన్న పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యం

నల్లచెరువు: కదిరి నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా పని చేయాలని జెడ్పీటీసీ అనిత, బసిరెడ్డి విశ్వనాథ్‌రెడ్డి, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ దశరథనాయుడు, మండల కన్వీనర్ బట్టీ హైదర్‌వలి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో శుక్రవారం సచివాలయ కన్వినర్లు ,గృహసారథులతో సమావేశం నిర్వహించారు. జేసీఎస్ మండల కన్వినర్ షమీవుల్లా,సింగల్ విండో అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, జిల్లా రైతు విభాగం కార్యదర్శి శ్రీధర్‌రెడ్డి, మైనార్టీ కార్యదర్శి నజీర్, కల్లిపల్లి శ్రీనివాసులు, సర్పంచ్ విష్ణు,ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ నాగభూషణ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ, జనసేన నుంచి వైఎస్సార్ సీపీలో చేరిక



మక్బూల్ అహ్మద్ సమక్షంలోవైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ, జనసేన నాయకులు



తలుపులలో పార్టీలో చేరిన వారితో సమన్వయకర్త మక్బూల్ అహ్మద్, పూల శ్రీనివాసులురెడ్డి

తనకల్లు: గందోడివారిపల్లికి చెందిన పలువురు టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు శుక్రవారం కదిరి నియోజకవర్గ సమన్వయకర్త బీఎస్ మక్బూల్ అహ్మద్ సమక్షంలో వైఎస్సార్ సీపీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి కండువాలను కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బీఎస్ మక్బూల్ అహ్మద్ మాట్లాడుతూ ప్రముఖ పారిశ్రామికవేత్త, ఎంజీ గ్రూప్స్ అధినేత ఎంజీరెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ, జనసేన పార్టీలకు చెందిన 20 మంది యువకులు వైఎస్సార్‌సీపీలో చే రినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేస్తున్న అభివృద్ధి నచ్చి వైఎస్సార్ సీపీలో చేరుతున్నట్లు ముబారక్ బాషా, శ్రీనివాసులు, లక్ష్మీనారాయణ, కుమార్, చరణ్, రాజు, ఆంజినేయులు, రమణ, ఆదినారాయణ తదితరులు పేర్కొన్నారు. కార్యక్రమంలో సీఈసీ సభ్యుడు పూల శ్రీనివాసులురెడ్డి, సర్పంచ్ శ్రీనివాసులు, ఎంజీ రెడ్డి టీం సభ్యులు వినోద్, సమరసింహారెడ్డి, నాయకులు దొరస్వామి, ఆదినారాయణ, వలీసాబ్, హరి, కొండారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, నాగరాజు, బాబ్‌జాన్, రవీంద్ర, అమీర్, రెడ్డెప్పరెడ్డి, వలి పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత

కదిరిటౌన్: నియోజకవర్గంలోని 23 మంది బాధితులకు రూ. 22.98 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను కదిరి సమన్వయకర్త బీఎస్ మక్బూల్ అహ్మద్ శుక్రవారం తన కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ ద్వారా జగనన్న పేదలను ఆదుకుంటున్నారన్నారు. వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షుడు జిలాన్ బాషా, మున్సిపల్ వైస్ చైర్మన్ రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సర్వమతాల సారాంశం ఒక్కటే

కదిరి: సర్వమతాల సారాంశం ఒక్కటేనని, తోటి వారికి సాయపడటంలో ఉన్న సంతృప్తి మరెందులోనూ లేదని వైఎస్సార్‌సీపీ కదిరి నియోజకవర్గ సమన్వయ కర్త బీఎస్ మక్బూల్ అహ్మద్ పేర్కొన్నారు. స్థానిక టీఎం ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం జీ-సేవా ఆధ్వర్యంలో క్రైస్తవ మతపెద్దలు ఏర్పాటు చేసిన దైవ సేవకుల సదస్సుకు ఆయన హాజరై మాట్లాడారు. తాను క్రిస్టియన్ పాఠశాలలో చదివానని చెప్పారు. పాస్టర్లకు సీఎం వైఎస్ జగన్ రూ.5వేలు చొప్పున గౌరవవేతనం ఇస్తున్నారని గుర్తు చేశారు. అనంతరం ఆయనను క్రైస్తవ మత పెద్దలు ఘనంగా సన్మానించారు. క్రైస్తవ మత పెద్దలు భగవాన్‌దాస్, సర్వేశ్వరరావు, మృత్యుంజయరావు, సుధాకర్‌బాబు, టీఎం విద్యాసాగర్, ఐజెక్ నాయక్, జాషువ నాయక్, సుమన్ కుమార్, జయరాజు, రాజేష్‌పాల్, దేవదాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎగువపేటలో టీడీపీకి ఎదురుదెబ్బ

తలుపుల: తలుపులకు చెందిన పోతురాజు క్రిష్ణ, డ్రైవర్ వెంకటేష్, చంద్రా,మహి, శ్రీరాములు, పార్వతమ్మ, ప్రమీలమ్మ తదితర 40 కుటుంబాలు, ఉబ్బరవాండ్లపల్లికి చెందిన కైలాష్‌రెడ్డి, పాండురంగారెడ్డి, వెంకట్‌రెడ్డి, మురళీనాథరెడ్డి తదితర 20 కుటుంబాలు శుక్రవారం వైఎస్సార్‌సీపీలో చేరాయి. వీరికి వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త బి.ఎస్. మక్బూల్ అహమ్మద్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సీఈసీ సభ్యులు పూల శ్రీనివాసులురెడ్డి, జెడ్పీటీసీ గిరిధర్‌రెడ్డి, మండల కన్వీనర్ పయాజ్ అహ్మద్, సేవాదళ్ జోనల్ ఇన్‌చార్జి డీకే బాబు, సీనియర్ నేత వివేకానందరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజోపయోగార్థమే రోడ్డు విస్తరణ



సీసీ రోడ్డుకు భూమిపూజ చేస్తున్న డీసీఎంఎస్ చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి

తాడిమర్రి: ప్రజా ప్రయోజనాల కోసమే తాడిమర్రిలోని ప్రధాన రహదారిని విస్తరిస్తున్నట్లు డీసీఎంఎస్ చైర్మన్ తాడిమర్రి చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. తాడిమర్రిలో చేపట్టిన రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా సర్పంచ్ బండారు బాలమ్మ, పీఆర్ జేఈ రవికుమార్, వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షులు జొల్లిరెడ్డి అశ్వత్థ, పార్టీ మండల కన్వీనర్ ఆర్వేటి రామాంజనేయులు, గ్రామ సచివాలయాల మండల కన్వీనర్ అల్లే సాయినాథ్‌రెడ్డితో కలసి శుక్రవారం ఆయన సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాడిమర్రిలోని ప్రధాన రహదారిపై తీవ్ర ట్రాఫిక్ సమస్య ఉండేదన్నారు. ఈ సమస్యను ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డికి తెలపగా ఆయన బత్తలపల్లి మండలం మాల్యవంతం నుంచి పార్నపల్లి వరకు డబుల్ రోడ్డు నిర్మాణానికి రూ.7 కోట్లు మంజూరు చేయించారన్నారు. ఇప్పటికే మాల్యవంతం నుంచి పార్నపల్లి వరకు రోడ్డు నిర్మాణం పూర్తయిందన్నారు. తాడిమర్రిలోని ప్రధాన రహదారిపై జెడ్పీ నిధులు రూ.40 లక్షలతో రోడ్డుకూ ఇరువైపులా 13 అడుగుల ప్రకారం సీసీ నిర్మిస్తామన్నారు. వైఎస్సార్ సీపీ సిద్దే ఆదిరెడ్డి, శెట్టిపల్లి ఆనందరెడ్డి, మన్నల నరసింహులు, కే.విశ్వనాథ్, లక్ష్మన్న పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

రామాపురంలో గుండెపోటుతో వైఎస్సార్‌సీపీ కార్యకర్త కప్పల కుళ్లాయప్ప కుటుంబానికి డీసీఎంఎస్ చైర్మన్ తాడిమర్రి చంద్రశేఖర్‌రెడ్డి శుక్రవారం ఆర్థిక సాయం చేశారు. శుక్రవారం మృతుని భార్య రేణుక, కుమార్తె రాజేశ్వరి, కుమారుడు రాజేష్‌కు రూ.30 వేల నగదు అందజేశారు. అంతపు ఈశ్వర్‌రెడ్డి, వెంకటరెడ్డి, చిన్న చిగుర్రప్ప, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



శీతిరెడ్డిపల్లిలో వ్యవసాయ గోదామును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

అమడగూరు: రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తోందని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం శీతిరెడ్డిపల్లి సమీపంలో రూ 46 లక్షలతో సొసైటీ ఆధ్వర్యంలో నిర్మించిన వ్యవసాయ గోదామును ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల కోసం ప్రతి పంచాయతీలోనూ రైతుభరోసా కేంద్రాలను నిర్మించి సిబ్బందిని ఏర్పాటు చేసిందన్నారు. ఆర్బీకే సిబ్బంది రైతులకు సలహాలు, సూచనలు ఇస్తుండటం ద్వారా మంచి దిగుబడులు సాధిస్తున్నారని పేర్కొన్నారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఆవుటాల రమణారెడ్డి, కన్వీనర్ సూర్యనారాయణరెడ్డి, శివశంకర్‌రెడ్డి, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ శేషూరెడ్డి, బత్రాజుల సంఘం డైరెక్టర్ మధుసూదన్‌రాజు, టౌన్ కన్వీనర్ సుధాకర్ రాజు, సొసైటీ అధ్యక్షుడు సూర్యనారాయణరెడ్డి, సర్పంచ్ సురేంద్రరెడ్డి, ఎంపీటీసీ లక్ష్మీదేవి, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఇది రైతు పక్షపాత ప్రభుత్వం

ఓడీచెరువు: జగనన్న ప్రభుత్వం రైతు సంక్షేమానికి ఎప్పటికీ కట్టుబడి ఉంటుందని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. మామిళ్ళకుంట్లపల్లిలో నిర్మించిన వ్యవసాయ గోదామును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల సమస్యను గుర్తించిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి పంచాయితీకీ ఒక వ్యవసాయ గోదామును మంజూరు చేశారన్నారు. జిల్లా అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మన్ ఆవుటాల రమణారెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాసరెడ్డి, జెడ్పీటీసీ దామోదర్ రెడ్డి, ఎంపీపీ పర్వీన్ భాను, మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యదర్శి షామీర్ బాషా, మండల అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మన్ లక్ష్మిరెడ్డి, కన్వీనర్ రాజు నాయుడు, టౌన్ కన్వీనర్ కోళ్ల క్రిష్టారెడ్డి, జిల్లా డీలర్ల సంఘం అధ్యక్షుడు వెంకట రంగారెడ్డి, ఓడీచెరువు, అల్లాపల్లి సొసైటీ అధ్యక్షుడు రామసుబ్బారెడ్డి, శివారెడ్డి, సర్పంచులు రంగారెడ్డి, జగన్‌మోహన్‌చౌదరి తదితరులు పాల్గొన్నారు.

కొత్తచెరువు: రైతు సంక్షేమం వైఎస్ జగన్‌తోనే సాధ్యమని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మైలసముద్రం గ్రామంలో ఆర్‌బీకే, విలేజ్ హెల్త్ సెంటర్‌ని ఆయన స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. తలమర్లలో వాటర్‌షెడ్ కింద రైతులకు ప్రభుత్వం 80 శాతం సబ్సిడీతో 226 మంది రైతులకు పీవీసీ పైపులు, టార్పాలిన్లు, తైవాన్‌స్ప్రేయర్లు పంపిణీ చేశారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు ఆవుటాల రమణారెడ్డి, ఎంపీపీ గాయత్రీ, మండల కన్వీనర్ జగన్‌మోహన్‌రెడ్డి, సర్పంచ్‌లు ఇందిరమ్మ, కేశాపురం నరేంద్రరెడ్డి, ప్రకాష్, సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు రెడెప్పరెడ్డి, మాజీ సర్పంచ్ శ్యాంసుందర్‌రెడ్డి, సంజీవరెడ్డి, నాయకులు డాక్టర్ నరసింహారెడ్డి, గోపాల్‌రెడ్డి, నారేపల్లి రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పుట్టపర్తి అర్బన్: పెడపల్లి-2 సచివాలయం, వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లను ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి శుక్రవారం రాత్రి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఏవీ రమణారెడ్డి, సర్పంచ్ మంగ్లీబాయి, మండల కన్వీనర్ నరసారెడ్డి, అగ్రి బోర్డు చైర్మన్ సూర్యనారాయణరెడ్డి, నాయకులు గంగాద్రి, భాస్కర్ నాయక్, ఆనంద నాయక్, మాధవప్ప, సతీష్‌రెడ్డి, రామచంద్ర నాయక్ పాల్గొన్నారు.

వైఎస్ జగన్‌తోనే సంక్షేమ పాలన



మహిళలకు చేయూత మెగా చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

చెన్నేకొత్తపల్లి: సీఎం వైఎస్ జగన్‌తోనే సంక్షేమ పాలన సాధ్యమని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రానికి సమీపంలో జాతీయ రహదారి పక్కన నూతనంగా నిర్మించిన విలేజ్‌హెల్త్ క్లినిక్, ప్రభుత్వాసుపత్రి వద్ద నిర్మించిన గ్రామ వార్డు సచివాలయాన్ని ప్రారంభించారు. అలాగే మండలంలోని న్యామద్దెల గ్రామంలో నిర్మించిన గ్రామ, వార్డు సచివాలయ భవనాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం చెన్నేకొత్తపల్లిలోని ఎంపీడీఓ కార్యాలయం వద్ద వైఎస్సార్ చేయూత సంబరాలు నిర్వహించారు. రూ.3.66 కోట్ల వైఎస్సార్ చేయూత మెగాచెక్కును మహిళలకు అందజేశారు. అలాగే ఇంటి పట్టా రిజిస్ట్రేషన్ పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నిత్యం రాష్ట్ర ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తున్న వైఎస్ జగన్‌ను మరోసారి గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. టీడీపీ హయాంలో పథకాలు కావాలంటే కమిటీ చుట్టూ తిరగాల్సి వచ్చేదన్నారు. జగనన్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అర్హులందరికీ పథకాలు అందిస్తున్నామన్నారు. ఎంపీపీ అంజలి, జెడ్పీటీసీ గోవిందరెడ్డి, డోలా రామచంద్రారెడ్డి, కన్వీనర్ నర్సిరెడ్డి, చెన్నేకొత్తపల్లి, మేడాపురం సర్పంచులు ధనుశ్రీ, రామాంజనేయులు, నాయకులు ఎస్టీడీ శ్రీనివాసరెడ్డి, నరసింహారెడ్డి, కిష్ట, ప్రసాద్, రామకృష్ణారెడ్డి, నారాయణ స్వామి, ఓబులేసు, మండల నరసింహులు, కృష్ణమూర్తి, పవన్‌కుమార్‌రెడ్డి, మాడెం ప్రకాష్‌రెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి పాల్గొన్నారు

కార్మిక సమస్యలపై నిరంతర పోరాటాలు

పుట్టపర్తి టౌన్: కార్మిక సమస్యలపై నిరంతర పోరాటాలు చేస్తామని ఏపీపీటీడీ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక షాదీమహల్‌లో యూనియన్ జిల్లా కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈయూ రాష్ట్ర అధ్యక్షుడు పలిశెట్టి దామోదర్‌రావు, రాష్ట్ర కార్యదర్శి నబీరసూల్, అనంతపురం జిల్లా కార్యదర్శి పీఎస్ ఖాన్, జిల్లా కార్యదర్శి వైవీరావు, జోనల్, రీజనల్ నాయకులు హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో డిపో అధ్యక్షుడు శ్రీనివాసులు, కార్యదర్శి సాదిక్‌బాబాషా, కోశాధికారి రమేష్ బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ ముత్యాలప్ప పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

'అభివృద్ధి ఓర్వలేక దాడులు చేస్తున్నారు'

చెన్నేకొత్తపల్లి: ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధిని జీర్ణించుకోలేని టీడీపీ నాయకులు గొడవలకు పాల్పడుతున్నారని ఎంపీపీ అంజలి, మండల అగ్రీ బోర్డు చైర్మన్ మండల నరసింహులు, బొగ్గు కిష్ట ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం వారు ఎంపీడీఓ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. నాగసముద్రంలో గురువారం రాత్రి కుళ్లాయప్ప అనే వైఎస్సార్‌సీపీ అభిమాని తన ఇంటి ముందు సిద్ధం ఫ్లెక్సీ ని ఏర్పాటు చేసుకున్నాడన్నారు. అదే గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు అయిన దండు ఓబులేసు సోదరుడు దండు ప్రభాకర్ ఫ్లెక్సీని ధ్వంసం చేసేందుకు ప్రయత్నించారని తెలిపారు. అడ్డుకోబోయిన కుళ్లాయప్పపై దాడి చేశాడని పేర్కొన్నారు. విషయం తెలుసుకున్న కనగానపల్లి మండలానికి చెందిన మామిళ్లపల్లి అమరనాథ్ రెడ్డి గాయపడిన కుళ్లాయప్పను పరామర్శించేకు వచ్చినట్లు తెలిపారు. ఇదే అదునుగా భావించిన కొందరు టీడీపీ నాయకులు వారి వాహనాలను ధ్వంసం చేశారని తెలిపారు. పరామర్శించేందుకు వచ్చిన వారి వాహనాలను ధ్వంసం చేయడం ఎంత వరకు న్యాయమని ప్రశ్నించారు. గొడవలను ప్రోత్సహిస్తున్న వారిని ప్రజలు గమనిస్తున్నారని.. తగిన సమయంలో బుద్ధి చెబుతారన్నారు. ఓబులేసు, మాజీ ఎంపీటీసీ నరసింహులు, బొగ్గు ప్రసాద్, నారాయణ స్వామి, కుళ్లాయప్ప, చందు, సాయి, నాగార్జున, సురేంద్ర, సానిపల్లి నరసింహులు పాల్గొన్నారు.

తీరిన లో ఓల్టేజీ సమస్య

రామగిరి: పేరూరు, తిమ్మాపురం విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో లో ఓల్టేజీ సమస్య తీరిందని ఏడీఏ నాగేంద్ర బాబు, ఏఈ వెంకటేష్ తెలిపారు. ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఆదేశాలతో శుక్రవారం కొత్తగా 33/11 విద్యుత్ లైన్ ఏర్పాటు చేశామన్నారు. 20 నుంచి 25 గ్రామాలకు లో ఓల్టేజీ సమస్య పరిష్కారమైందన్నారు.

ఈవీఎంల పనితీరుపై అవగాహన

ధర్మవరం అర్బన్: ఈవీఎంల పనితీరుపై రాజకీయ నాయకులకు అవగాహన కల్పిస్తున్నామని ఆర్డీఓ వెంకట శివరామిరెడ్డి తెలిపారు. స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో శుక్రవారం వివిధ పార్టీల ప్రతినిధులకు బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, వీవీ ప్యాట్‌లపై అవగాహన కల్పించారు. మున్సిపల్ కమిషనర్ రామ్‌కుమార్, తహసీల్దార్ రమేష్, డీఏఓ రమేష్‌బాబు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

తాడిమర్రి: భూ వివాదంలో ఆత్మహత్యకు యత్నించిన మహిళ మృతి చెందింది. వివరాలు..కునుకుంట్ల గ్రామానికి చెందిన కప్పల యంగమునికి కప్పల ప్రసాద్, కప్పల యంగముని కుమారులు. వీరికి భూ విషయంలో వివాదం ఉంది. ఇదే విషయమై శివరాత్రి రోజున తండ్రి, ఇద్దరు కుమారులు గొడవపడటంతో గాయపడ్డారు. ఈక్రమంలో గత బుధవారం కప్పల ప్రసాద్ తోటలో చీనీకాయలు కోసేందుకు వెళ్లగా అతడి తమ్ముడు యంగముని, అతడి భార్య కప్పల అరుణ(32) అడ్డుకున్నారు. ఈక్రమంలో వారిపై ప్రసాద్‌అతని భార్య జయలక్ష్మీ, ఆమె తండ్రి చిన్న గంగయ్య, పెద్ద గంగయ్య, వెంకటరమణ, ప్రభాకర్ గొడవకు దిగారు. తీవ్ర మనస్తాపానికి గురైన ఆమె గడ్డి మందు తాగింది. బెంగళూరులో చికిత్స పొందుతున్న ఆమె శుక్రవారం ఉదయం మృతి చెందింది. మృతురాలికి భర్తతో పాటు కుమార్తె పల్లవి (8) కుమారుడు జస్వంత్ (7) ఉన్నారు. ఎస్ఐ నాగస్వామి సిబ్బందితో గ్రామానికి వెళ్లి ఘటనపై విచారించి కేసు నమోదు చేశారు.

తాగునీటి సమస్యపై దృష్టి సారించండి

కొత్తచెరువు: గ్రామాల్లో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని ఎంపీపీ రంగారెడ్డి గారి గాయత్రి ఆదేశించారు. శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు, లింగారెడ్డిపల్లి, నాగిరెడ్డిపల్లి, ఇరగలపల్లి గ్రామాల్లో తాగునీటి సమస్యపై సభ్యులు సభ దృష్టికి తీసుకొచ్చారు. గ్రామాల్లో తాగునీటి సమస్యను పరిష్కరించాలని ఎంపీపీ ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు సూచించారు. వైస్ ఎంపీపీ సరళ, గంగరాజు, ఎంఈఓ రెడ్డప్ప పాల్గొన్నారు.